## ఉర్సు వేడుకలకు ప్రభుత్వమే ఏర్పాట్లు చేయాలి


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న పసియుద్దీన్

**శంషాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** శంషాబాద్ మండలంలోని హమీదుల్లానగర్ గ్రామంలో ఉన్న షరీఫ్ హజరత్ హమానుల్లాషా దర్గా వద్ద ప్రభుత్వమే ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ పసియుద్దీన్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. అమిదుల్లానగర్ గ్రామంలో శనివారం ఉర్సు నిర్వహించడం జరుగుతుందని ఈ ఉర్సు కార్యక్రమానికి ప్రభుత్వ పరంగా ఏర్పాట్లు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అందుకు జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు పసియుద్దీన్ మతవలి మొహమ్మద్ మహబూబ్ తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త


## సకల సౌభాగ్యాలు ఇవ్వమ్మా.. ఎల్లమ్మ తల్లి



**నందిగామ, అక్టోబరు 18, ప్రభాతవార్త :** నందిగామ మండల కేంద్రంలో శుక్రవారం ఎల్లమ్మతల్లికి జరిగిన బోనాల ఊరేగింపు వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరికీ సకల సౌభా గ్యాలు ఇవ్వమని మొక్కులు చెల్లించారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచ్ జిల్లెల్ల వెంకట్‌రెడ్డి షాద్‌నగర్ మాజీ ఏఎంసి చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి మాజీ ఉపసర్పంచ్ జిల్లెల్ల జనార్ధన్‌రెడ్డి మాజీ ఎంపిటిసి చంద్రపాల్‌రెడ్డి నేరెళ్లబాల్‌రెడ్డి కేశమున ఆంజనేయులు యాదవ్ సియాదయ్య పాల మాకుల పెంటయ్య గౌడ్ గ్రామస్తులు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్లకు నిధులు మంజూరు చేయాలి

### మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

**శంషాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** రాష్ట్ర రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆయన నివాసంలో శుక్రవారం కలిసి రాజేం ద్రనగర్ నియోజకవర్గ రోడ్ల అభివృ ద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. శంషాబాద్ నుంచి షాబాద్ వరకు గల రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు చాలా తలెత్తుతున్నాయని రెండు నియో జకవర్గాలను కలుపు ఈ రోడ్డులో ప్రమాదాలు అధికంగా జరుగుతునా న్నయని ఈ డబుల్ లైన్ రోడ్డును ఫోర్‌లైనుగా మార్చుటకు రూ.50 కోట్ల నిధులు కేటాయిం చాలని కోరారు. గండిపేట నుంచి శంకర్‌పల్లి రోడ్డు నాలుగు వరుసలది ఆరు వరుసల రోడ్డుగా మార్చుటకు 20 కోట్ల రూపాయల నిధు లు కోరారు. శషాబాద్ బస్టాప్ నుంచి రాల్లగూడ ఒయాసిస్ స్కూల్ వరకు జరు గుతున్న రోడ్డు పనులు రోడ్లు భవనాల శాఖ హెచ్ఆర్డిసిఎల్ సంస్థ ద్వారా చేపట్టుటకు ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరినట్లు ప్రకాష్‌గౌడ్ తెలిపారు. తన ప్రతిపాదనలకు మంత్రి సానుకూలంగా స్పందించి అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.


మంత్రిని కలిసిన ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

## వాగు మధ్యలో విద్యుత్ స్తంభాలు సరికాదు

- విద్యుత్ శాఖ డీఈని కలిసిన
- మాజీ ఎమ్మెల్యే 'బక్కని'
- ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో వ్యవహరించాలి

**'వార్త' కథనాలపై స్పందన**


ఏఈకి బొబ్బిలి చెరువుకు సంబంధించిన మ్యాప్ చూపిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని

**షాద్‌నగర్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** ప్రకృతి సహజ సిద్ధమైన వాగులను విధ్వంసం చేస్తూ వాగు మధ్యలో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం పట్ల షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు విద్యుత్ శాఖ డీఈ శ్యాంసుందర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. శుక్రవారం కార్యాలయానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులుతో డీఈ శ్యాంసుందర్ రెడ్డి, షాద్‌నగర్ ఏడీ సత్యనారాయణ సమావేశమయ్యారు. ఫరూఖ్‌నగర్ మండల కేంద్రంలోని బొబ్బిలి చెరువుకు సంబంధించిన నీటి ఆధారిత వనరులైన మహ్మద్‌అలీ గూడ వాగు మధ్యలో విజయానంద్ పేపర్ మిల్లుకు సంబంధించి విద్యుత్ స్తంభాలు 33 కేవీ లైన్ స్తంభాలను ఏర్పాటు చేయడం సబబు కాదని మాజీ ఎమ్మెల్యే డీఈ శ్యాంసుందర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ఇటీవలే ఈ అంశాన్ని 'వార్త' దినపత్రిక ద్వారా తెలుసుకొని సంఘటనా స్థలాన్ని పరిశీలించడం జరిగిందని అధికారికి తెలిపారు. అక్కడ వాగు మధ్యలో 33/11 కేవీ విద్యుత్ స్తంభాలు సిమెంటు దిమ్మెలు వేసి కట్టారని, పక్కనే ఉన్న సమన్వయ వెంచర్ నిర్వాహకులు సహజసిద్ధ వాగును కుదించి సిమెంట్ డ్రెయిన్ నిర్మాణాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇరిగేషన్, విద్యుత్, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేసి వెంచర్ నిర్వాహకులతో పాటు విజయానంద్ పేపర్ మిల్లుకు సంబంధించి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కోరారు. ఈ సందర్భంగా డీఈ శ్యాంసుందర్ రెడ్డి స్పందించి స్థానిక ఏడీ సత్యనారాయణ, ఏఈ వినోద్‌తో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనల ప్రకారం విద్యుత్ సరఫరా జరిగే విధంగా చూడాలని వాగు మధ్యలో కాకుండా పక్కన రోడ్డు ఉన్నా, లేదా ఇతర స్థలాలు ఉన్నా వాటిలో నుండి సరఫరా అయ్యే విధంగా స్తంభాలు ఉండాలని, వాగుకు అంతరాయం కలగవద్దని అధికారులకు సూచించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిందిగా కింది స్థాయి అధికారులకు డీఈ శ్యాంసుందర్ రెడ్డి సూచించారు. ఇదిలా ఉండగా గతంలో ఇక్కడే సేవలు అందించిన డీఈ శ్యాంసుందర్ రెడ్డి పదోన్నతి పొంది ఇక్కడికి రావడం పట్ల మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు సంతోషం వ్యక్తం చేశారు. అప్పట్లో ఏడీగా సేవలు అందించిన శ్యాంసుందర్ రెడ్డి డీఈగా ఈ ప్రాంతానికి మళ్లీ రావడంతో బక్కని నర్సింహులు ఆప్యాయంగా పలకరించారు.

## 21న జూనియర్ కళాశాల పనులకు శంకుస్థాపన

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### రూ.5 కోట్లతో ప్రభుత్వ భవన నిర్మాణానికి శ్రీకారం



**షాద్‌నగర్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** : ఆయన ఆ కళాశాల పూర్వ విద్యార్థులలో ఒకరు..ఉత్తమ విద్యార్థిగా మన్ననలు అందుకోవడంతో అక్కడి నుంచే ఆయన ఘన కీర్తి మొదలైంది.. ప్రస్తుతం ఆ కళాశాల విషయంలో ఆయన తీసు కున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తి.. ఇది పూర్తయితే ఆయన రాజకీయ ప్రస్థా నంలో ఇది ఒక చెక్కుచెదరని దీప్తి.. ప్రస్తుతం అటువైపే అడుగులు వేస్తున్న ఆయనే మన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ప్రస్తుతం పూర్వ విద్యార్థుల సహకారంతో, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద విరాళాలతో పాటు తన సొంత ఖర్చుతో ఈనెల 21న షాద్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి ఎమ్మె ల్యే భూమిపూజ చేయనున్నారు. దీనికి నేతలే కాకుండా పూర్వ విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారంలోకి రాగానే ఈ కళాశాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు. ప్రభుత్వ నిధులతో కాకుండా పూర్వ విద్యార్థులు అందరినీ ఒక వేదికపైకి తెచ్చి, తాను సైతం ఆర్థిక సహకారం అందించి ఈ కళాశాలను ఐదు కోట్ల వ్యయంతో అత్యాధునికంగా తీర్చిదిద్దాలని సంకల్పించారు. ఇందులో భాగంగా గత ఆగస్టు 15వ తేదీన కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్వ విద్యా ర్థులందరు సహకరించాలని ఆయన కోరారు. ఈనెల 21న సోమవారం నాడు నాయకులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తు కళాశాల విద్యార్థులు, అభిమానులు, కళాశాల సిబ్బంది, ప్రజా సంఘాల సమక్షంలో కళాశాల నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు ప్రకటించారు.

## వికారాబాద్‌పై రక్షణశాఖ నిఘా నేత్రం

## చీకటి పార్టీలకు చెక్!

### రీసార్టులు, ఫాంహౌజ్ నిర్వాహకులకు దడ

### నేవీరాడార్‌తో ఇల్లీగల్ దందాలకు కళ్లెం

### ఊపిరి పీల్చుకుంటున్న సామాన్య జనం

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**

వికారాబాద్ పరిసరాలలో దశాబ్ధాలుగా కొనసాగుతున్న పలు ఇల్లీగల్ రీసార్టులు, ఫాంహౌజ్‌లలో చీకటి దందాకు తెరపడనున్నది. కొంతమంది స్థానికేతర పెద్ద మనుషుల కనుసన్నలలో రేవ్ పార్టీలు, జూదం, మత్తు పదార్థాల సరఫరా, వ్యభిచారం వంటి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారు. గత 30 ఏళ్లుగా ఇలాంటి వ్యవహారం చాపకింద నీరులా సాగుతున్నా అధికార యంత్రాంగం కట్టడి చేయడంలో విఫలమైందనే విమర్శలు వస్తున్నాయి. చట్ట వ్యతిరేకశక్తుల ఆగడాలు రోజు రోజుకు శృతిమించాయని స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతున్నాయి. ఐదారేళ్లుగా రీసార్టులలో డ్రగ్స్, గంజాయి సరఫరా జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే, ఇకపై అసాంఘిక శక్తులు ఒళ్లంతా కళ్లు చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మూడు రోజుల క్రితం పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. వికారాబాద్ ప్రాంతంపై ఇక రక్షణశాఖ నిఘా నేత్రం పెరుగుతుంది. వికారాబాద్, పరిగి, తాండూరు, కొడంగల్, చేవెళ్ల నియోజకవర్గాలలో ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరిగినా రక్షణశాఖకు సమాచారం చేరిపోతుంది. నేవీ, ఆర్మీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ ముమ్మరంగా ఉంటుంది. పోలీసులు మరింత ఒళ్లు వంచి పని చేయాల్సి ఉంటుంది. నేవీ రాడార్ స్టేషన్ రాక వల్ల జిల్లాకు రక్షణ కవచంగా మారుతుందని సామాన్య ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఈ స్టేషన్ ఏర్పాటు చేస్తే దామగుండం అడవుల నరికివేతకు గురవుతుందని, పర్యావరణ ఉనికికి ప్రమాదం ఏర్పడుతుందని కొంతకాలంగా ఆందోళనలు కొనసాగుతున్నా క్రమంగా ప్రశాంత వాతావరణం నెలకొంటుందని అంటున్నారు.

**వందల సంఖ్యలో ఫాంహౌజ్‌లు**

వికారాబాద్ ప్రాంతంలో వందల సంఖ్యలో ఫాంహౌజ్‌లు ఉన్నాయి. నవాబుల కాలం నుంచి మన్నెగూడ, పరిగి, పూడూరు, చెన్గోముల్, గోధుమగూడ, బూర్గుపల్లి, మద్గుల్ చిట్టెంపల్లి, గొంగుపల్లి, అంగడి చిట్టెంపల్లి, సిద్దులూరు, ధన్నారం, కండ్లపల్లి తదితర ప్రాంతాల్లో వేలాది ఎకరాల మామిడి తోటలు, వ్యవసాయ క్షేత్రాలు ఉన్నాయి. గతంలో రేసు గుర్రాల పెంపకం కూడా పలు చోట్ల చేపట్టారు. ఇరవై ఏండ్ల క్రితం వికారాబాద్‌లో పని చేసిన ఐఏఎస్ అధికారి రిజ్వీ ఆదేశాల మేరకు అప్పటి ఎమ్మార్వో ఓజే మధు నేతృత్వంలో అధికారుల బృందం రేసు గుర్రాల పెంపకం కేంద్రాలపై దాడులు నిర్వహించారు. వికారాబాద్, మన్నెగూడ, పూడూరు ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో ప్రభుత్వ భూములను దర్జాగా ఆక్రమించుకుని ఇల్లీగల్ యాక్టివిటీస్ నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్నారు. నిర్వాహకుల వద్ద అత్యాధునిక ఆయుధాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ ఫాంహౌజ్‌లపై దాడులు జరిపేందుకు అధికారులు ఒకానొక దశలో వెనకడుగు వేశారు. రిజ్వీ అండతో అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. పదేండ్ల క్రితం ఓ ఫాంహౌజ్‌లో వ్యభిచారం జరుగుతున్నట్లు ఓ ఎస్పీ దాడులు నిర్వహించగా సదరు నిర్వాహకులకు బలమైన రాజకీ య, అధికార అండదండలు ఉంటంతో ఎస్పీపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం గమనార్హం. ఇలా అనేక సంఘటనలు వెలుగు చూశాయి. కొన్ని చోట్ల అత్యాచారం, హత్య సంఘటలు వెలుగులోకి వచ్చాయి. అనం తగిరి అటవీ ప్రాంతంలో హత్యలు, అత్యాచారాలు, దోపిడీలు, దొంగతనా ల సంఘటనలు పెద్ద సంఖ్యలో జరిగాయి.

**ఇల్లీగల్ రీసార్ట్స్**

పెద్ద సంఖ్యలో రీసార్టులు ఉన్నా పలుచోట్ల ఇల్లీగల్ దందాలు సాగు తున్నట్లు సమాచారం. గతంలో పోలీసుల అధికారుల కన్నుసన్నలలో సాగిస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో ఈ రీసార్టులపై కూడా నిఘా పెరిగింది. అయినప్పటికీ పోలీసుల కళ్లుగప్పి అసాంఘిక కార్యకలాపాలు సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై జిల్లా ఎస్పీ కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వికారాబాద్ పరిసరాలకు వీకెండ్స్‌లో హైదరాబాద్ నగరంతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చేవారి తాకిడి విపరీతంగా పెరిగింది. ప్రత్యేకించి యువత ఎక్కువగా సందర్శించడం గమనార్హం. ఆన్‌లైన్‌లో రీసార్టులను బుక్ చేసుకుంటున్నారు. ఒక్కో రాత్రి ఒక జంట బస చేసేందుకు తక్కువలో రూ.5 వేల నుంచి రూ.50 వేల వరకు వ్యయం అవుతుంది. గుడారాలు, కృత్రిమంగా తయారు చేసిన గదులు, ఏసీ గదులు, ఆట స్థలం, మద్యం, భోజనం తదితర వాటికి ఫైవ్ స్టార్ స్థాయిలో ధరలు నిర్ణయించారు. కొన్ని రీసార్టులపై నిఘా పెంచితే యువత డ్రగ్స్, గంజాయి బారిన పడే బయటపడే ఆస్కారం ఉంటుందని స్థానికులు అంటున్నారు. గత ఐదారేళ్లుగా పలు రీసార్టులపై ఆందోళన కార్యక్రమాలు చేపట్టినా వారికి ఉన్న రాజకీయ అండదండలతో ఎలాంటి చర్యలు చేపట్టలేకపోయారు. ఏకంగా చెర్వులు, ప్రాజెక్టుల పరిసరాలలో ఇల్లీగల్ దందాలు జరిపారు.

### వాసవి కన్యకా పరమేశ్వరి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**యాచారం అక్టోబరు 18, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని నందివనపర్తిలో వాసవి కన్యకా పరమేశ్వర దేవాలయం ప్రారంభోత్సవం విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్ర, శని,ఆదివారాలు మూడు రోజుల కార్యక్రమం చేపట్టనున్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఆలయ నిర్మాణం అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అసైన్డ్ భూమిని పట్టాగా మార్చేందుకు డీల్?

### రైతును పక్కదారి పట్టించిన రికార్డు అసిస్టెంట్

### అసైన్డ్ భూమి వ్యవహారంలో రూ.14 లక్షల డీల్..?

### బూర్గుల పంచాయతీలో కొత్త కోణం


ఫరూఖ్‌నగర్ రెవెన్యూ కార్యాలయంలో విచారణ సందర్భంగా బాధితులతో నరేందర్

**షాద్‌నగర్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం, ఫరూఖ్‌నగర్ మండలం రెవెన్యూ కార్యాలయంలో కంచె చేను మేసిన చందంగా వ్యవహారం తయారైంది. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన సిబ్బందే ప్రభుత్వం భూమిని పట్టా భూమిగా మార్చేందుకు డీల్ కుదుర్చాడు. ఈ వ్యవహారం కాస్తా రచ్చ కావడంతో ఇప్పుడు విచారణ సందర్భంగా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగు చూస్తున్నాయి. 'వార్త' దిన పత్రికలో గత రెండు రోజులుగా ఫరూఖ్‌నగర్ మండల రెవెన్యూ కార్యాలయం వ్యవహారంపై వస్తున్న కథనాలు పాఠకులకు తెలిసిందే. అయితే బూర్గుల గ్రామానికి చెందిన కావలి అంజయ్య అనే రైతు నుండి రెవెన్యూ కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న పోలే నరేందర్ రూ.6.42 లక్షల రూపాయలు తీసుకున్నాడని స్థానిక తహసీల్దార్ పార్థసారథికి ఇటీవల ఫిర్యాదు చేసిన విషయం విధితమే. అయితే ఈ అంశంపై విచారణ చేపట్టిన రెవెన్యూ అధికారి పలువురిని విచారించినట్లు సమాచారం. అయితే బూర్గుల గ్రామంలో సర్వే నెం.575 లో గల 2-17 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించి ధరణిలో ల్యాండ్ టైప్, ట్రాన్‌జెక్షన్ స్టేటస్‌ను మార్చేందుకు దాదాపు 14 లక్షల రూపాయల డీల్ జరిగినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రైతుకు ఐదు లక్షల రూపాయలు అడ్వాన్సుగా చెల్లించినట్లు తెలుస్తోంది. హైదరాబాద్‌కు చెందిన శివశంకర్ అనే వ్యక్తిని మధ్యవర్తిగా రికార్డు అసిస్టెంట్ పోలె నరేందర్ రంగంలోకి దింపినట్లు సమాచారం. అయితే కృష్ణ అనే మరో వ్యక్తి ద్వారా శివశంకర్ పరిచయమైనట్లు ఈ కథలో సారాంశం. ప్రభుత్వ అసైన్డ్ భూమిని పట్టాగా మార్చి ఇతరులకు విక్రయించేందుకు జరిగిన ఈ డీల్ కాస్తా చెడిపోయింది. డబ్బులు చెల్లించి చాలా రోజులు అవుతున్నందుకు తమ భూమిని పట్టాగా ఎందుకు మార్చడం లేదని డీల్ కుదుర్చుకున్న వ్యక్తులు నరేందర్‌పై ఒత్తిడి పెంచినట్లు తెలుస్తోంది. అయితే ఈ వ్యవహారంలో అసైన్డ్ భూమిని కొనుగోలు చేసేందుకు ఓ బడా వ్యక్తి డీల్ కుదుర్చుకున్నట్లు సమాచారం. ఇటీవలే రికార్డు సెక్షన్‌లో పనిచేస్తున్న పోలె నరేందర్ కొన్ని ఆరోపణల నేపథ్యంలో ఇతర విభాగానికి అతన్ని మార్చారు. పట్టా పాసు బుక్కులో ఈ వ్యవహారాన్ని టాంపరింగ్ చేసేందుకు అవకాశం లేకపోయింది. దీంతో నరేందర్‌పై తమ పని ఎప్పుడు చేస్తారనే ఒత్తిడి పెరగడంతో సమాధానం చెప్పుకోలేక పోయిన సిబ్బంది నరేందర్ ఇబ్బందిలో పడ్డాడు. దీంతో ఈ భూమిని కొనుగోలు చేసేందుకు డీల్ కుదుర్చుకున్న వ్యక్తి రైతు కావలి అంజయ్యను తహసీల్దార్ వద్ద ఫిర్యాదు ఇప్పించాడు. ఈ నేపథ్యంలోనే ఈ మిస్టరీ వెలుగుచూసింది. ప్రస్తుతం నరేందర్ డబ్బులు తనకు ఇవ్వలేదని, కానీ ఈ డీల్‌లో శివశంకర్ అనే వ్యక్తిని పరిచయం చేసి తానే ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్చేందుకు ముందుకు వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మొత్తం తతంగంలో విచారణ చేపట్టిన అధికారులకు ప్రభుత్వ అసైన్డ్ భూమి పట్టాగా మార్చే క్రమంలో ఆపసోపాలు పడ్డట్లు రూఢీ అవుతుంది. శుక్రవారం వార్త దినపత్రికలో ఫరూఖ్‌నగర్ మండల రెవెన్యూ కార్యాలయం గురించి విమర్శనాత్మక కథనాలు రావడంతో అధికారులు ఈ సంఘటనపై విచారణలో వేగం పెంచారు. ఇదిలా ఉండగా కావలి అంజయ్య కుమారుడు మాత్రం మా నాన్నతో కొందరు బలవంతంగా ఫిర్యాదు చేయించారని చెబుతూనే ఆరున్నర లక్షల రూపాయలు మాత్రం పట్టా మార్పిడి కోసం పోలె నరేందర్ మరో వ్యక్తి శివశంకర్‌కు ఇప్పించినట్లు చెబుతుండడం కొసమెరుపు.

## పిడుగు పాటుకు 23 గొర్రెలు మృతి


మృతి చెందిన గొర్రెలు

**మాడ్గుల, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మండలంలోని అంతపేట గ్రామపంచాయి తీలోని శుక్రవారం కురిసిన వర్షంలో ఉరుములు, మెరుపు లతో కూడిన వర్షం పడింది. అదే సమయంలో పిడుగు పడింది. దీంతో 23 గొర్రెలు మృతి చెందాయి. గ్రామనికి చెందిన ముచర్ల చిన్న బక్కయ్యకు చెందిన గొర్రెలు మృతి చెందిన గొర్రెల విలువ దాదాపు 3లక్షల పైనే ఉంటుందని బాధితుడు బక్కయ్య తెలిపారు. ప్రభు త్వం ఆర్థికసాయం అధించి ఆదుకోవాలని కోరారు.

## ఆహారం కల్తీచేస్తే కఠిన చర్యలు

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

**ఆమనగల్లు, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ప్రజారోగ్య పరిరక్షణే రాష్ట్ర ఆహార భద్రత సంస్థ కమీషన్ ధ్యేయమని రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆహార కల్తీకి పాల్పడితే ఎంతటి వారైన ఊపేక్షించేది లేదని, పౌష్టికరమైన నాణ్యమైన ఆహారాన్ని అందించడంలో వెనుకాడబోమని ఆయన వివరించారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో గోలి శ్రీనివాస్‌రెడ్డి పర్యటించారు. ఈసంద ర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోలి మాట్లాడుతూ జాతీయ ఆహార భద్రత చట్టం-2013 ప్రకారం రాష్ట్ర ఆహార భద్రత సంస్థ కట్టుబడి పని చేస్తుందన్నారు. విద్యాసంస్థలలో అందిస్తున్న ఆహారాన్ని మెను ప్రకారం విద్యా ర్థులకు అందజేయాలని సూచించారు. చిన్న తనం నుండే పిల్లల ఎదుగుదలకు ఉపయోగపడే నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యాసంస్థల్లో ఆహారం అందిస్తుందన్నారు. కస్తూరిబా, అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు ప్రభుత్వ ఆశయా లకనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఆహార భద్రత విషయంలో రాష్ట్ర ఫుడ్ కమీషన్ ఎక్కడ అలసత్వం లేకుండా కృషి చేస్తుందన్నారు. హోటళ్ళు, రెస్టారెంట్లు, ఫుడ్ సెంటర్‌లలో రాజీ లేకుండా ప్రజల కు నాణ్య మైన ఆహారాన్ని అందించాలని సూచించారు. నాణ్యతను కాపాడేందుకు ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తామని, లాభాపేక్షతో కల్తీకి పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని గోలి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

## ఎర్రబారిన తెల్లబంగారం.. అతివృష్టికి అన్నదాత విలవిల



**నవాబుపేట అక్టోబరు 18 ప్రభాతవార్త:** రైతును అతివృష్టి వెంటాడుతోంది. ఎడతెరపీ లేకుండా కురుస్తున్న వర్షాలతో చేసినకష్టం కళ్ళముందే పాడవుతుంటేచూసితట్టుకోలేక రైతులు విలవిల లాడుతున్నారు. ముఖ్యంగా ప్రధాన వాణిజ్య పంట పత్తి పంట తీవ్ర నిరాశకు గురిచేస్తోందని రైతులు ఆందోళనచెందుతున్నారు. ఎకరానికి దాదాపు 25వేల రూపాయల పెట్టుబడి పెట్టి ఆశలన్ని ఈ పంటపైనే పెట్టుకుని సాగు చేశారు. ఈ నేపథ్యంలో అధిక వర్షాలు కురియడంతో పంట ఎర్రబారి కాయలు కుళ్ళి పోతున్నాయని వారు విచారంవ్యక్తం చేస్తున్నారు. ఈపరిస్థితుల్లో ఆశించిన దిగుబడి కష్ట సాధ్యమేనని వారు ఆందోళన చెందుతున్నారు. ఈసారి పంట పెట్టుబడి కూడా ప్రభుత్వం అందించ లేదని దీంతో అప్పుచేసిపెట్టుబడిసమకూర్చుకున్నామని వారుతెలిపారు. ముఖ్యంగా ఆకుకూరలపై వర్షం ప్రభావం అధికంగా ఉందని దీంతో ఆకుకూర పంట లను నమ్ముకున్న రైతులు తీవ్రనిరాశకు లోనవుతున్నారు. టమాటపంట సాగుచేసిన రైతులు పెట్టుబడి రాక తీవ్రంగా నష్టపోయారు. టమాటసాగును నీటి వసతి ఉన్న రైతులు వర్షాకాలం ప్రారంభంలో నారు నాటుతారు. ఈనేపథ్యంలో పంట జూలై, ఆగస్టు నెలలల్లో పంట చేతికందే విధంగా సాగుచేస్తారు. అయితే సెప్టెంబర్ నెలలో వర్షాలు సాధారణంగా నమొదైతే టమాట పంటకు పెద్దగా నష్టం జరగదని, ఈ నెలలోనే ఈ సారి వర్షపాతం సాధారణ వర్షపాతం కంటే రెట్టింపు నమోదైంది. 162.3 మీమీ సాధారణ వర్షపాతం కాగా, 364.4 వర్షపాతంనమోదైయింది. దీంతో ఈసారి అశించినట్లు లేకపోయింది. అందుకే కిలో టమాట 100 రూపాయల వరకు పలుకింది. చిక్కుడు పంట కూడా ఈ సారికొంత కలిసి వచ్చిన పంటగా చెప్పవచ్చు. ఇతరత్రా పంటలు కూడా పాడవడవటంతో కూరగాయల ధరలు మండు తున్నాయి. ఇంతటితో వర్షాలు తగ్గుముఖం పడితే ఉన్న కొద్ది పంటలు చేతికందుతాయని రైతులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. రబీ పంటలు కూడా బయటపడతాయని వారు భావిస్తున్నారు. రబీ పంటలను కూడా వర్షాలు వెంబడిస్తే రైతు పరిస్థితి అగమ్యగోచరమేనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## అనుమతి లేకుండా డబుల్ బెడ్‌రూమ్‌ల ప్రవేశం నేరం

### రెండు పడకల గదుల్లో తిష్టవేసిన కబ్జాకోరులకు హెచ్చరికలు


షాద్‌నగర్ నిర్మించిన రెండు పడకల గదులు

**షాద్‌నగర్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో విజయదశమి తర్వాత కొంతమంది ప్రజలు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో తిష్ట వేసిన విషయంపై రెవెన్యూ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం పట్టా లేకుండా ఎవరూ డబుల్ బెడ్‌రూమ్‌లలో ప్రవేశించకూడదని ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై వార్త తెలుగు దినపత్రికలో గురువారం కథనం ప్రచురితమైంది. ఈసందర్భంగా స్పందించిన మండల రెవెన్యూ శాఖ అధికారి పార్థసారథి సిబ్బందికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఎలాంటి ధృవీకరణ పత్రాలు, అనుమతులు లేకుండా డబుల్ బెడ్ రూంలలో అక్రమంగా ప్రవేశించడం నేరమని పేర్కొన్నారు. అక్రమ ప్రవేశాలు చేసిన వారు వెంటనే ఖాళీ చేయకపోతే పోలీసులను ఆశ్రయించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై తహసీల్దార్ పార్థసారధిని వివరణ కోరగా ఆయన స్పందిస్తూ అక్రమంగా ఇళ్లలోకి చొరబడ్డ వారు ఖాళీ చేయకపోతే పోలీసు కేసులు నమోదు చేసి చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించి లబ్దిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో వివాదం చెలరేగుతుంది. అర్హత లేని వారికి సైతం ఇండ్లు మంజూరు చేసే విధంగా గత పాలకులు, అధికారాలు కలిసి చేశారని, ప్రస్తుత ప్రభుత్వంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు విమర్శలు చేసిన విషయం విధితమే. ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జిల్లా కలెక్టర్ తదితర అధికారులకు నివేదిక సమర్పించారు. అదేవిధంగా నిజమైన లబ్దిదారులకు ఇండ్లు అందే విధంగా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ శశాంక ఇటీవల ప్రకటించారు. షాద్‌నగర్ పట్టణంలో ప్రశాంత్‌నగర్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూ ఇళ్లను స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. త్వరలోనేఇండ్లను మంజూరు చేస్తామని చెప్పడంతో గత ప్రభుత్వంలో ఇండ్లు కేటాయించారని భావిస్తున్న కొంతమంది ప్రజలు నేరుగా అధికారుల అనుమతి గానీ, ఇండ్ల పట్టా గానీ లేకుండా గృహ ప్రవేశాలు చేశారు. దీనిపై ఇప్పుడు వివాదం కొనసాగుతుంది. తాజాగా స్థానిక తహసీల్దార్ పార్థసారధి ఆదేశాలు జారీ చేయడంతో ఈ వ్యవహారం రసవత్తరంగా మారింది.

## టిఎస్‌డిపిసిఎల్ బేగంబజార్ డివిజనల్ ఇంజనీర్‌గా నాగిరెడ్డి

**బేగంబజార్,అక్టోబరు 18ప్రభాతవార్త:** విద్యుత్ వినియోగదారుల కు మెరుగైన విధ్యుత్ సరఫరా అందించాలంటే వినియోగదారులు సకాలంలో విద్యుత్ బిల్లులను చెల్లించాలని ట్రాన్స్‌కో బేగంబజార్ డివిజనల్ ఇంజనీర్‌గా పదవి భాధ్యతలు చేపట్టిన పి.నాగిరెడ్డి తెలిపారు.ఎడిఇగా కొనసాగిన సంపత్‌కుమార్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో నల్గొండటౌన్ నుంచి బేగంబజార్ ఎడిఇగా బదిలీపై వచ్చారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ...ఫీల్‌ఖానా,చుడీబజార్,సీతారాంపేట్ సెక్షన్ల పరుధులోని వినియోగదారులు సకాలంలో తమ విద్యుత్ బిల్లులతోపాటు బకాయిలను చెల్లించాలని కోరారు.విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తాననన్నారు.

## చట్టం అందరికీ సమానమే

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

**ముషీరాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** చట్టం ఎప్పుడూ గుడ్డిది కాదని, అందరినీ సమానంగా చూస్తుందని చాటి చెప్పే విధంగా న్యాయ దేవత కళ్ల గంతలు తొలగించి, జస్టిస్ చంద్రచూడ్ నూతన విగ్రహాన్ని ఏర్పాటుచేయటం అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి కొనియాడారు. శుక్రవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ బ్రిటీష్ వారసత్వం నుండి భారతదేశ న్యాయవ్యవస్థ బయటపడాలనే ఉద్దేశ్యంతో కొత్త విగ్రహాన్ని ఏర్పాటుచేయటాన్ని భారత న్యాయవాదులుగా గర్విస్తున్నామని అన్నారు. బ్రిటీష్ న్యాయవ్యవస్థ నుండి వారసత్వంగా వచ్చిన న్యాయదేవత యొక్క వస్త్ర ధారణ, చేతిలో కత్తిలో కత్తి ఉంటం చూస్తూ ఉంటే విదేశీ వీర వనితగా చూపరులకు అనిపించేదని, ఆ విగ్రహంలో ఏదో వెలితి ఉండి, గౌరవభావం కలిగేది కాదని గుర్తు చేశారు. ఇప్పుడు నూతన విగ్రహం చూస్తూ ఉంటే అసలైన న్యాయదేవతను చూస్తూన్నట్లు ఉందని హర్షం వ్యక్తం చేశారు.

## నూతన డ్రైనేజి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

**హైదరాబాద్,అక్టోబరు 18, ప్రభాతవార్త:** అంబర్‌పేట్ నియోజకవర్గంలోని బాగ్ అంబర్‌పేటలో నూతన డ్రైనేజి పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. శుక్రవారం కార్పోరేటర్ పద్మావెంకటరెడ్డితో కలసి ఆయన సాయిబాబా మందిరం నుండి ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా వరకు 15 లక్షల వ్యయంతో, పాముల బస్తీలో ఐదు లక్షల నిధులతో డ్రైనేజి పనులకు శంఖు స్థాపన చేశారు.కార్యక్రమంలో జలమండలి అధికారి ఏఈ మాజిద్, ఎలక్రికల్ ఏఈ సౌమ్య, డివిజన్ అధ్యక్షులు చంద్రమోహన్, స్థానికులు, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్డగుట్టలో పెండింగ్ పనులు పూర్తి చేయాలి : లింగాని



జలమండలి జిఎం వినోద్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పోరేటర్ లింగాని

**అడ్డగుట్ట,అక్టోబరు 18 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో మంజూరైన టెండర్ ప్రక్రియ పూర్తైన పనులకు వెంటనే మరమ్మత్తు చేపట్టాలని అడ్డగుట్ట డివిజన్ కార్పోరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ శుక్రవారం సికింద్రాబాద్ జలమండలి జిఎం వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో పాడైన బోర్లకు మరమ్మత్తులు చేపట్టాలని, మంజూరై డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ల నిర్మాణాలను చేపట్టాలని జిఎం దృష్టికి తెచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయ కులు లింగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలి : సురేందర్‌సింగ్

**మెహిదీపట్నం, అక్టోబరు 18, ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించినప్పుడే వారి మన్ననలను పొందుతామని టిటిడిపి రాష్ట్ర నాయకులు టి.సురేందర్‌సింగ్ అన్నారు. సమాజంలో వైద్య వృత్తికి ప్రత్యేక మైన గుర్తింపు ఉందన్నారు. కార్వాన్ రాంసింగ్‌పుర బస్తీలో డాక్టర్ పి.మాతేశ్వర్‌సింగ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.కె క్లినిక్ ప్రారంభోత్సవానికి టి.సురేందర్‌సింగ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..నేటి వైద్యం పేద ప్రజలకు అందనంత దూరంలో ఉండడంతో పాటు ఖర్చుతో కూడుకొని ఉండడం ప్రతి ఒక్కరిని ఆవేదన కలిగించే విషయమన్నారు. ఎంతో మంది వైద్య వృత్తిని అభ్యసించి విదేశాలకు వెళ్లిపోకుండా స్వదేశంలోనే ఆసుపత్రులను నెలకొల్పుకోవాలని కోరారు. రాంసింగ్‌పుర బస్తీలో ఆర్.కె.క్లినిక్‌ను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా క్లినిక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బి.పి, షుగర్ పరీక్షలను నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు బల్విర్‌సింగ్, డిజ్వర్, పురుషోత్తం సింగ్, సూరజ్ సింగ్‌లు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్‌లో నగర జిహెచ్‌ఎంసి కమిషనర్ తనిఖీ

**-పారిశుధ్య పనులపై అరా**

**-నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన డిసి**



**అత్తాపూర్ అక్టోబరు18,ప్రభాతవార్త :** నగర అభివృద్ధికి అన్నివిభాగాల అధికారులు సనమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఇలంబర్తి సూచించారు.శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అరంఘర్ చౌరస్తాలో నగర జిహెచ్‌ఎంసి నూతన కమిషనర్ ఇలంబర్తి ఆకస్మిక తనిఖీ చేసి పలువురు సిబ్బందిని పారిశుధ్య పనులపై అరా తీశారు.ఈ సందర్భంగా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా ఆయా విభాగాలు సమర్థవంతంగా పనిచేయాలని కోరారు. పారిశుధ్య నిర్వాహణపై ప్రత్యేక దృష్టిపెట్టాలని పేర్కొన్నారు..ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా సిబ్బంది పనిచేయాలని సూచించారు.అనంతరం నూతనంగా కమిషనర్ బాధ్యతలు చేపట్టిన ఇలంబర్తిని రాజేంద్రనగర్ డిసి రవి కుమార్ కలిసి పూలమొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎంసి అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు..

**-ఆక్రమణదారులకు సహకరిస్తున్న రెవెన్యూ అధికారులు..**

**-బరితెగిస్తున్న కబ్జాదారులు..**

**-ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికార యంత్రాంగం..**

**నిజాంపేట్, అక్టోబరు 18, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రభుత్వ భూములు అప్పనంగా కబ్జాకు గురవుతుంది. వడ్డించేటోడు మనోడు అయితే ఏ మూలకు కూసున్న మన వాటా మనకు వస్తుందన్న చందంగా ఇక్కడి అధికారులకు సరిపోయింది. ఇదే అదునుగా చూసుకుని కబ్జాదారులు ఇష్టానుసారంగా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారు. దీనిపై రెవెన్యూ ఉన్నత అధికారులకు హెచ్ఎండి అధికారులు పలువురు ఫిర్యాదు చేసిన సదా మామూలుగా సాగుతుంది. ఇదే తంతు కొనసాగితే రాబోయే రోజుల్లో ప్రభుత్వ భూములు పూర్తిగా అంతమయ్యే పరిస్థితి నెలకొంది. పట్టించుకోని బాచుపల్లి రెవిన్యూ అధికారులు.. చర్యలు తీసుకొని హెచ్ఎండిఏ అధికారులు..

నిజాంపేట్ సర్వే నెంబర్ 233/1 ప్రభుత్వ భూమి 400 గజాలు ఆక్రమించుకున్నా అక్రమ అనుమతులు పొందడమే కాకుండా, అక్రమ నిర్మాణాలు యధేచ్ఛగా కొనసాగుతున్నాయి. గత జూన్ నుండి జరుగుతున్న పలుమార్లు ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకుండా సహకరించడమే కాకుండా, నిర్మాణం పూర్తయ్యే దశలో ప్రభుత్వ భూమిలో నిర్మాణమని కలెక్టర్‌కి నివేదిక సమర్పించినా రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారు. దీనిపై బాచుపల్లి ఎమ్మార్వో వైఖరిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిలో బిల్డింగ్ కూల్చివేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఎమ్మార్వో కార్యాలయంలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదులు వెళ్లాయి.



అక్రమ నిర్మాణంలో ఉన్న బిల్డింగ్

**కూల్చివేసిన చోట్ల తిరిగి నిర్మాణాలు..**

నిజాంపేట్ గ్రామం, బాచుపల్లి మండలం నందు సర్వే నెంబర్ 233/13 నందు 400 గజాలు చొప్పున రెండు దిక్కుల గతంలో అక్టోబర్ 2021లో కబ్జా చేసుకుని నిర్మాణానికి ప్రయత్నించగా భారతీయ జనతా పార్టీ ఫిర్యాదు చేయడం, రెవెన్యూ అధికారులు కూల్చేయడం, అదేవిధంగా మళ్లీ ఫిబ్రవరి 2022లో మరొకసారి కబ్జా చేసుకొని నిర్మాణం ప్రయత్నించగా, కాలనీ ప్రజల సహకారంతో అడ్డుకోవడం జరింది. హందా నుంచి తప్పుడు డాక్యుమెంట్లు పొందడం, తప్పుడు అనుమతులతో నిర్మాణం చేస్తున్నా కూడా మున్సిపల్, రెవెన్యూ హందా అధికారులు పట్టించుకోకపోవడం చూస్తుంటే అధికారులు ప్రత్యక్ష పరోక్షంగా సహకరిస్తున్నారని అర్థమవుతుంది. అంతేకాకుండా ఎమ్మార్వో ఆగస్టు 12, 2024న సర్వే చేసి ప్రభుత్వ భూమిలో భవనం వస్తుంది, నిర్మాణం చేయొద్దని అనుమతులు రద్దు చేయాలని కలెక్టర్‌కు లెటర్ రాశారు. కానీ నిర్మాణ పనులను నిర్మాణదారుడు రోజు చేస్తూ పూర్తి దశకు వస్తున్నా బాచుపల్లి రెవెన్యూ అధికారులు ఆపకుండా ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించడం బహువిద్దూరంగా ఉంది. పైగా హెచ్ఎండి ఆగస్టు నెలలో అనుమతులు రద్దు చేయాలని ఫిర్యాదు చేసిన వారు కూడా అనుమతులు రద్దు చేయకుండా సహకరించడం చూస్తుంటే ప్రభుత్వ భూముల పరిరక్షణపై రెవెన్యూ హెచ్ఎండిఏ అధికారులకు చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందని బాహాటంగా విమర్శలు లేకపోలేదు.

### కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి..

తక్షణమే ప్రభుత్వ భూములు ఆక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి నిర్మాణదారుడిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆయా పార్టీలు, సంఘాల నేతలు ఆకుల సతీష్, ఆంజనేయులు, అరుణ్‌రావు, ప్రసాద్, ముఖేష్‌లు డిమాండ్ చేశారు.

## అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే నియంత్రించాలి : జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి

**శేరిలింగంపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త**

అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించవద్దని, వాటి విషయంలో కఠినంగా వ్యహరించాలని, తక్షణ చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలని ఆదేశించారు. వీటిపై చర్యల విషయంలో అధికారులు ఏలాంటి తప్పిదాలకు పాల్పడ్డ కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. శేరిలింగంపల్లి జోనల్ స్థాయిలో పట్టణ ప్రణాళిక విభాగంపై జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం జోనల్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సర్కిల్ స్థాయిలో ఎస్టీఎఫ్‌ల పనితీరు,కోర్టు కేసులు, ఆర్‌టీఐ,లోకాయుక్త, రహదారి విస్తరణ, టీఎస్ బీపాస్ లో అనుమతుల ప్రక్రియ,పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించిన ప్రజల నుంచి వచ్చే వినతులు,ప్రభుత్వ స్థలాలు, జీహెచ్ఎంసీ పార్కులు, ఫుట్‌పాత్‌లు, నాలాల ఆక్రమణలపై అధికారులతో జోనల్ కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. టీఎ బీపాస్ ద్వారా అనుమతుల జారీని ప్రభుత్వం సులభతరం చేసినందున నిర్మాణ దారులు సద్వినియోగం చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, అందుకు విరుద్ధంగా చేపట్టే అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి తక్షణమే వాటిని నిలిపివేయాలని ఆయన స్పష్టం చేశారు నిర్మాణాలకు సంబందించిన కోర్టు కేసులలో కౌంటర్‌లను సకాలంలో ఫైల్ చేయాలని, ఏమాత్రం జాప్యం లేకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా రహదారి విస్తరణను ప్రాధాన్యతగా చేపట్టాలని, ఇందుకోసం ఆస్తుల గుర్తింపు,సేకరణను వేగవంతం చేయాలన్నారు. కోర్టు కేసులలో ఉన్న స్థలాలలో ఎట్టి పరిస్థితులలో నిర్మానాలు జరగవద్దని పర్యవేక్షణ, చర్యల పరంగా నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉపేందర్‌రెడ్డి హెచ్చరించారు. నిర్మాణాల పరంగా క్షేత్రస్థాయిలో తగు తనిఖీలను అత్యంత పకడ్బందీగా చేపట్టాలని, కార్యాలయాలలో కూర్చుని అనుమతులు మంజూరు చేసే విధానానికి స్వస్తి పలకాలని ఆయన స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో సీపీ శ్యామ్ కుమార్, డీసీలు, ఏసీపీలు, టీపీఎస్ లు,న్యాక్ ఇంజనీర్లు,ఎస్టీఎఫ్ అధికారులు, చైన్‌మెన్లు తదితరులు పాల్గొన్నారు.



జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, అధికారులు

## శబరిమలైకి పాదయాత్రగా బయలుదేరిన శివ చంద్రగిరి



పాతబస్తీ నుంచి శబరిమలై కొండకు పాదయాత్రగా బయలు దేరిన బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లి శివ చంద్రగిరి

**యాకుత్‌పుర,అక్టోబరు 18 ప్రభాతవార్త :**

కరీంనగర్ ఎంపిగా బండి సంజయ్ తిరుగులేని విజయం సాధించినందుకు శుక్రవారం హైదరాబాద్ పాతబస్తీ గౌలిపుర శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నుంచి శబరిమలై కొండకు పాదయాత్రగా బిజెపి యువ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి అల్లి శివ చంద్రగిరి బయలు దేరి వెళ్లారు.ఈ సందర్భంగా శివ చంద్ర గిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మే నెలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఎంపిగా విజయం సాధిస్తే శబరిమలై కొండకు పాదయాత్రకు వస్తానని మొక్కానని,మొక్కును తీర్చుకోవటానికి పాతబస్తీ నుంచి పాదయాత్రగా వెలుతున్నానని తెలిపారు.

## జూ పార్కుకు బ్యాటరీ వాహనం అందజేత



కార్యక్రమంలో పాల్గొన్న జూ పార్కు క్యూరేటర్ డాక్టర్.ఎస్.సునీల్ హీరామత్,కెనరా బ్యాంకు ఏజిఎం క్రిష్ణ కాంత్ రావు

**చార్మినార్,అక్టోబరు 18 ప్రభాతవార్త :**

హైదరాబాద్ పాతబస్తీ బహదూర్‌పుర శివారులో ఉన్న నెహ్రూ జూలాజికల్ పార్కుకు కెనరా బ్యాంక్ తరుపున ఎనిమిది సీట్లు ఉన్న బ్యాటరీ వాహనాన్ని హైదరాబాద్ రీజినల్ హెడ్ ఆఫీస్ కెనరా బ్యాంక్ డిజిఎం క్రిష్ణ కాంత్ రావు శుక్రవారం పలువురు బ్యాంక్ అధికారులతో కలిసి అందజేశారు.జూ పార్కు క్యూరేటర్ డాక్టర్.ఎస్.సునీల్ హీరామత్ కెనరా బ్యాంకు అందజేసిన బ్యాటరీ వాహనాన్ని కొద్ది దూరం వరకు నడిపించారు.ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు ఏజిఎం అనురాగ్ ప్రకాష్,బహదూర్‌పుర కెనరా బ్యాంకు సీనియర్ మేనేజర్ అజహర్ అక్తర్,బ్యాంకు ఉద్యోగులు వంశీ,రవి,జూపార్కు అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## హస్తకళ ఉత్పత్తుల్లో నాణ్యత : డ్వాక్రా అధ్యక్షురాలు దేవకీ



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న డ్వాక్రా రాష్ట్ర అధ్యక్షురాలు దేవి దేవకీ

**కంటోన్మెంట్,అక్టోబరు 18ప్రభాతవార్త:**

హస్తకళ వృత్తుల వారికి ప్రభుత్వం ప్రోత్సాహన్ని అందిస్తుందని అభ్యుదయ గ్రామీణ డ్వాక్రా రాష్ట్ర అధ్యక్షురాలు దేవి దేవకీ తెలిపారు. శుక్రవారం సికింద్రాబాద్ జింఖానా మైదానంలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేవకి మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన హస్త కళాకారులను, వివిధ రకాల ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. హస్తకళలే కాకుండా వినోదపరితమైన క్రీడా పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా 171 కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. దేశ వ్యాప్తంగా డ్వాక్రా మెక్మా సంఘాలకు ప్రోతా సహాన్ని అందిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## 23 నుంచి పీపుల్స్ ప్లాజాలో స్వదేశీమేళా

**బేగంపేట అక్టోబరు 18,ప్రభాతవార్త**

హైదరాబాద్ పీపుల్స్ ప్లాజాలో ఈ నెల 23నుంచి 27వతేదీ వరకు స్వదేశీ మేళా జరగనుంది.23న నిరుద్యోగుల కోసం జాబ్‌మేళాను కూడా ఏర్పాటు చేయనున్నారు.ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈ స్వదేశీ మేళాలో 500స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారు.వీటిలో ఫుడ్‌స్టాల్స్ కూడా ఉండనున్నాయి.ప్రతి రోజు ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.అంతే కాకుండా ట్రైనింగ్ అండ్ లెక్చర్ ప్రోగ్రాం ప్రతి రోజు నిర్వహించనున్నారు.ఈ స్వదేశీ మేళా కోసం వెబ్‌సైట్ స్వదేశీ మేళా తెలంగాణా డాట్ ఇన్ ని కేంద్ర మంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి ప్రారంభించారు.స్వదేశీ జాగరణ్ మంచ్,తెలంగాణా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ మేళా స్థానిక పరిశ్రమలు, పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే లక్ష్యంతో చేతితో తయారు చేసిన చేతి పనుల నుంచి తాజా సాంకేతిక ఆవిష్కరణల వరకు విస్తృతమైన స్వదేశీ ఉత్పత్తులను ప్రదర్శించడానికి సిద్ధంగా ఉంది.స్వదేశీ భావనను ప్రచారం చేయడంలో స్వదేశీ జాగరణ్ మంచ్ కృషిని కిషన్‌రెడ్డి ప్రశంసించారు.స్వావలంబి వైపు భారత్ ను ముందుకు తీసికెళ్లడంలో విక్షిత్ భారత్ యొక్క దృక్పదాన్ని నెరవేర్చడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని,ఆయన పేర్కొన్నారు.ఈ స్వదేశీ మేళా ద్వారా స్వదేశీ జాగరణ్ మంచ్ భారతదేశం యొక్క గొప్ప వారసత్వాన్ని జరుపుకోవడమే కాకుండా స్థానిక పరిశ్రమలు,వ్యవస్థాపకతను పెంపొందించడం ద్వారా స్వావలంబి భారత్ యొక్క దృక్పదానికి తొడ్పడుతుందన్నారు.

### సినీగీత రచయిత మైలవరపు గోపి స్వరనీరాజనం

**రవీంద్రభారతి, అక్టోబరు 18 ప్రభాతవార్త :** వంశీ ఇంటర్నేషనల్ ఇండియా, శారద ఆకునూరి అమెరికా సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ సినీగేయ రచయిత మైలవరపు గోపికి రవీంద్రభారతి ప్రధాన మందిరంలో మనసా కవ్వించకే నన్నిలా శీర్షికన సంగీత విభావరి స్వరనీరాజనం కావించనున్నట్లు వంశీ సంస్థల అధినేత కళాబ్రహ్మ వంశీ రామరాజు తెలిపారు. ఈ నెల 24 గురువారం సాయంత్రం 5గంటల నుండి ఆణిముత్యాల్లాంటి అలనాటి సినీగీతాలను వర్ధమాన గాయకులు సుమధురంగా ఆలపించి సంగీతప్రియులకు వీనులవిందు చేయనున్న ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏపి రాష్ట్ర శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్, ప్రముఖ సినీదర్శకుడు రేలంగి నరసింహారావు, ప్రముఖ నృత్యదర్శకురాలు సుచిత్ర చంద్రబోస్, గోపి సోదరుడు వెంకన్న తదితరులు పాల్గొంటారని రామరాజు వివరించారు. ప్రముఖ రచయిత, రేడియో వ్యాఖ్యాత వి.వి.రామారావు వ్యాఖ్యానం చేయనున్నట్లు, అధికసంఖ్యలో సినీసంగీత ప్రేమికులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి కార్యక్రమాన్ని ఆసాంతం ఆస్వాదించి విజయవంతం చేయాలని కోరారు.



మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా తెలంగాణ స్టేట్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లేబర్ సెల్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన కందాడి సుదర్శన్ రెడ్డి

పేట్ బషీరాబాద్, అక్టోబర్ 18, ప్రభాతవార్త



జిహెచ్‌ఎంసి కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన కె.ఇలంబర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్

## మణికొండలో ఆర్ఎంసి ప్లాంట్లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి

**నార్సింగి, అక్టోబరు 18 ప్రభాతవార్త :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆర్ఎంసి ప్లాంట్ల ద్వారా స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,వెంటనే వాటిని తొలగించాలని కోరుతూ శుక్రవారం కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, వెంకటేష్ యాదవ్‌లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనావాసాల మధ్య ఆర్ఎంసి ప్లాంట్లను ఏర్పాటు చేయడం వల్ల నిత్యం వాటి నుంచి వెలువడే దుమ్ము, ధూళి, శబ్దంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్లాంట్లకు వచ్చే భారీ వాహనాల వలన రోడ్లన్నీ ధ్వంసం అయ్యాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యాలు పాడవుతున్నా లెక్క చేయకుండా, ఇదేమిటని ప్రశ్నించిన వారిపైనే జులుం చేస్తున్నారని వివరించారు. మైహోం అవతార్ జంక్షన్ నుంచి హనుమాన్ దేవాలయం వరకు సిసి రోడ్డు వేయాలని, చెట్లు నాటాలని కోరారు. సిగ్నల్ వ్యవస్థ లేక మైహోం అవతార్ జంక్షన్ వద్ద అనేక మంది ప్రాణాలు వదిలారన్నారు. వెంటనే ఇక్కడ సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని కోరారు. స్వచ్ఛమైన నీటితో ఉండే ముస్కిన్ చెరువు గత ఏడాది నుంచి డ్రైనేజి నీరు చేరి మురికి కూపంగా మారుతుందన్నారు. మురికినీరు చెరువులోకి కలుపకుండా ఆదేశాలు జారీ చేయాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కోరామన్నారు. వినతిపత్రం అందుకున్న ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజల ఇబ్బందులను దూరం చేసేందుకు పూర్తి సహకారం అందిస్తానని హామీనిచ్చారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇచ్చిన వారిలో మైహోం అవతార్, హాల్‌మార్క్ విసినియా నివాసితులతో పాటు సీనియర్ నాయకులు పి.చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీరాములు, శ్రవణ్, ఆరిఫ్, ఫైజసల్, నాయుడు తదితరులు ఉన్నారు.



మణికొండలో ఆర్ఎంసి ప్లాంట్లను తొలగించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కౌన్సిలర్లు రామకృష్ణారెడ్డి, వెంకటేష్ యాదవ్‌లు.

## రూ.2లక్షల కోట్ల నిధుల దుర్వినియోగంపై న్యాయ విచారణ జరిపించాలి

**చిక్కడపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త:** ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ ప్రత్యేక అభివృద్ధి కోసం కేటాయించిన రూ.2లక్షల కోట్ల నిధులు దుర్వినియోగంపై హైకోర్టు సిట్టింగ్ జడ్జ్‌చేత న్యాయ విచారణ జరిపించి కమిషన్ ఏర్పాటు చేయాలని దళిత బహుజన పార్టీ(డిబిపి) జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం చిక్కడపల్లిలో పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాటాడారు. గత పదేళ్ళ కాలంలో దళిత జాతుల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు వివిధ పథకాలకు దారిమళ్లించబడ్డాయని, ఈ ప్లాన్‌కు సంబంధం లేని విభాగాలకు ఖర్చు చేసి కాంట్రాక్ట్‌లు, మంత్రులు, అధికారులు కుమ్మక్కై ఎస్సీ,ఎస్టీ నిధులను దోచుకున్నారని, తద్వారా దళితుల ఆర్థిక, సామాజిక అభివృద్ధిని దోపిడీ కుల పాలకులు అడ్డుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపితే అన్ని బయటకు వస్తాయన్నారు. ఈ ప్లాన్ కింద 2014 నుంచి 2024 అక్టోబరు వరకు పెట్టిన ఖర్చులు ఇతర అంశాలపై శ్వేపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిధుల దుర్వినియోగంపై రాష్ట్ర గవర్నర్‌తో పాటు జాతీయ ఎస్సీ,ఎస్టీ కమిషన్‌లు తక్షణమే చొరవ చూపాలని, ఈ అంశంపై రాష్ట్రపతి కూడా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మాతంగి హనుమంతు, పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు మద్దెల ప్రవీణ్‌కుమార్, వర్కింగ్‌ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, న్యాయవాది గోలి నరేశ్ పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న దళిత బహుజన పార్టీ(డిబిపి) జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

## ఉచితంగా ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు

**నాంపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, సిగ్మా అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీ సంయుక్త ఆధ్వర్యంలో ఔత్సాహిత యువతకు ఉచితంగా ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు నిర్వహిస్తున్నట్లు సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ వెల్లడించారు. ఈమేరకు ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సుకు సంబంధించిన రెండవ బ్యాచ్ వాల్‌పోస్టర్‌ను మామిడి హరికృష్ణ అకాడమీ ఛైర్మన్ ఎం.సి.శేఖర్, కె.జనార్దన్‌లతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. యువత ఫోటోగ్రఫీ నేర్చుకోవడం పట్ల ఉత్సాహంగా ఉన్నట్లయితే వారు ఈ సమగ్ర ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సును పూర్తిచేసిన తర్వాత ఉపాధి పొందవచ్చన్నారు. ఈ కోర్సు ఫోటోగ్రఫీ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో పట్టణ, గ్రామీణ యువతకు సహాయం చేయడమే కాకుండా ఫోటోగ్రాఫర్‌గా స్వయం ఉపాధి పొందవచ్చునని తెలిపారు. ప్రాథమిక ఫోటోగ్రఫీలోపాటు పిక్టోరియల్ షూటింగ్ నైపుణ్యాలను, ఆధునాతన సాంకేతికతలు, కంపోజిషన్, లైటింగ్, ఫ్రేమింగ్‌లలో నిష్ణాతులైన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. రెండవ బ్యాచ్ ఉచిత శిక్షణ నవంబరు 14 నుండి ప్రారంభమవుతుందని, ఆసక్తి గల అభ్యర్థులు 8008021075/7095692175 నంబర్లలో ఉదయం 9నుండి సాయంత్రం 6గంటలలోపు సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అలాగే వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేవారు హెచ్‌టిటిపి//ఎస్ఎపిఇండియా.ఓఆర్జీ/ఫ్రీ-వర్క్‌షాప్స్ లింక్‌లో అక్టోబరు 31, 2024లోగా చేసుకోవాలని ఎం.సి.శేఖర్ పేర్కొన్నారు.



ఉచిత ఫోటోగ్రఫీ డిప్లొమా కోర్సు గోడపత్రికను ఆవిష్కరిస్తున్న మామిడి హరికృష్ణ, శేఖర్, జనార్ధన్‌లు

## కూచిపూడి నృత్యానికి ప్రాముఖ్యతను తెచ్చిన ఘనత వేదాంతం జగన్నాథశర్మదే

**చిక్కడపల్లి, అక్టోబరు 18 ప్రభాతవార్త:**

కూచిపూడి నృత్యానికి పేరు, ప్రఖ్యాతలను తీసుకువచ్చిన మహోన్నత వ్యక్తి వేదాంతం జగన్నాథశర్మ అని మాజీ కేంద్ర మంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. నృత్యకిన్నెర ఆధ్వర్యంలో ప్రముఖ నాట్యాచార్యులు, భారత కళాప్రపూర్ణ వేదాంతం జగన్నాథశర్మమ 42వ వర్ధంతి సభ శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలోభాగంగా 'వేదాంతం జగన్నాథశర్మ స్మారక పురస్కారం'ను ప్రముఖ కూచిపూడి నాట్యగురు, నాట్యకళామయూరి డాక్టర్ఆర్.ప్రసన్న రాణిలకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అందించి గౌరవించారు. ఈ సందర్భంగా హంసఅవార్డుగ్రహీత నాట్యగురు డాక్టర్ మద్దాళి ఉషా గాయత్రి శిష్యులు వాసవీ, వాణిభవాని, రమ్యవేణి, లక్ష్మీ వాత్సల్య, అనన్య, నూత్న, గీతాలి, రసజ్ఞ, చెరిష్య, ఐర, దీక్షిత, భవానీ, ఆద్య తదితరులు 'శ్రీగురువేనమ:' అంశంపై కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డాక్టర్ బి.రాజగోపాలరావు, హంసపురస్కారగ్రహీత ఓలేటి రంగమణి, నిర్వాహక సంస్థ ప్రతినిధులు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



నాట్యకళామయూరి డాక్టర్ఆర్.ప్రసన్న రాణిలకు 'వేదాంతం జగన్నాథశర్మ స్మారక పురస్కారం'ను అందించిన దృశ్యం

## మూసీ కాదు..
## పిసిబిని ప్రక్షాళన చేయండి

**ఎన్విరాల్‌మెంట్ సోషల్ వర్కర్స్ సంస్థ డిమాండ్**

**హైదరాబాద్, అక్టోబరు 18,ప్రభాతవార్త:**

మూసీ ప్రక్షాళన చేపడతామంటున్న ప్రభుత్వం ముందుగా కాలుష్యనియంత్రణ మండలిని ప్రక్షాళన చేయాలని ఎన్విరాల్‌మెంట్ సోషల్ వర్కర్స్ సంస్థ డిమాండ్ చేసింది. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు పిఎల్ఎన్‌రావు, న్యాయవాది రాజేశ్‌కుమార్‌లు మాట్లాడారు. నగర శివారల్లోలోని పారిశ్రామిక వాడుల్లో పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థాలను పూర్థిస్థాయిలో శుద్ధి చేయకుండా నేరుగా నాలాల ద్వారా మూసీలోకి వదులుతున్నారని దీంతో భూగర్భజలాలు కలుషితమవుతుందన్నారు. అయినప్పటికీ దీనిపై దృష్టిసారించాల్సిన పిసిబి అధికారులు పట్టించుకోపోవడంతో పరిశ్రమల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందన్నారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిన అధికారులు ఇష్టానుసారంగా అనుమతులు మంజూరు చేశారని విమర్శించారు కావున ప్రభుత్వం పిసిబిని ప్రక్షాళన చేసి అనుమతులు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో మాజీ సర్పంచ్ మల్లేష్‌యాదవ్, ఠాకూర్ రాజారాం సింగ్, లింగారెడ్డి తదిఈతరులు పాల్గొన్నారు.

## మృతికి బీమా పరిహారం చెక్కు అందజేత

**ఘట్‌కేసర్, అక్టోబర్ 18, ప్రభాతవార్త:** బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటుందని మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లోని మేడ్చల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన మృతిచెందిన బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త ద్యాగాల రమేశ్ కుటుంబానికి భీమా చెక్కును అందజేశారు. ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త ద్యాగాల రమేశ్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా పార్టీ నాయకులు భీమా కోసం మృతుని కుటుంబం ద్వారా ధరఖాస్తు చేయించారు. ఈమేరకు భీమా కింద రూ.2 లక్షల చెక్కు మంజూరు కావడంతో ఎమ్మెల్యే మల్లారెడ్డి చేతుల మీదుగా మృతుని భార్య ద్యాగాల రజితకు అందజేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలకు భీమా సౌకర్యం కల్పించిన ఏకైక పార్టీ అన్నారు. బీఆర్ఎస్‌పార్టీలో సభ్యత్వం పొందిన ప్రతికార్యకర్తకు రెండు లక్షల ప్రమాదభీమా అందుతుందని కార్యకర్తల బలంతోనే పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, ఘట్‌కేసర్, పోచారం మున్సిపాలిటీల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మందడి సురేందర్‌రెడ్డి, మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, బండారి అంజనేయులు, సహకార సంఘం డైరెక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు మంకం రవి, చిల్కూరి గోపాల్‌రెడ్డి, ఆర్‌బిఎస్ మాజీ జిల్లా సభ్యులు చిలుగూరి మంకయ్య, నాయకులు నర్రి కాశయ్య, బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, పొత్నకని మల్లికార్జున్‌రాజు, పల్లె విజయ్‌గౌడ్, ఎం.ఏ.ఖలీల్‌అక్రమ్, దేవరకొండ రాజాచారి, కానుగంటి శ్రీనివాస్, ఆరుట్ల బాల్‌రాజ్, కోళ్ల యాదగిరి, కందకట్ల రాధాకృష్ణారెడ్డి, ఎండి.సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### మండల కేంద్రంలో వాటర్‌మెన్‌లకు శిక్షణ

**పెద్దేముల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ నెల 19 (నేటి) నుంచి 23వతేది వరకు వాటర్‌మెన్‌లకు శిక్షణ ఉంటుందని (గ్రామీణ మంచినీటి పథకం) ఆర్‌డబ్లుఎస్ ఏఈ అఖిల్ ఒక ప్రకటనలో తెలి పారు. నాలుగు రోజుల పాటు ఉదయం 10.30 గంటలకు ప్రారం భమయ్యే శిక్షణకు ఆయా గ్రామాలలోని వాటర్‌మెన్‌లు తప్పక హజరుకావాలని ఆయన కోరారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై



**దౌల్తాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని దౌల్తాబాద్ ఎస్సై రవిగౌడ్ అన్నారు. శుక్రవారంరోజు మండల కేంద్రంలోని చెరువుకట్ట వద్ద ఎస్సై వాహనాల తనిఖీ నిర్వహించగా ఇట్టి వాహనాల తనిఖీలో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇద్దరు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. అనంతరం కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెంట్ మరియు వెహికల్ ఇన్సూరెన్స్, రోడ్డు భద్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ కాఆర్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉంది.. రక్షణ కల్పించండి ..!

**రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేసిన మాజీ మంత్రి మాణిక్‌రావు సతీమణి**

**తాండూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త :** నాకు ప్రాణ మాని ఉంది రక్షణ కల్పించాలని మాజీ మంత్రి దివంగత ఎం. మాణిక్‌రావు సతీమణి శశిప్రభ తెలంగాణ రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరులో తన భర్త ఎం. మాణిక్‌రావు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా ఉన్న సమయంలో విద్యా వికాస్ సమితి ట్రస్ట్‌ను స్థాపించారని తెలిపారు. తనతో పాటు మరో నలుగురు ట్రస్ట్ సభ్యులతో కలిసి చైర్మన్‌గా మాణిక్‌రావు కొనసాగారని అన్నారు. ట్రస్ట్ పేరుపై సుమారు రూ. 250కోట్ల విలువైన సుమారు 33ఎకరాల భూమి ఉందని తెలిపారు. ప్రస్తుతం కొందరు తప్పుడు ఆధారాలతో భూమిపై కన్నేశారని అన్నారు. 2021లో ట్రస్ట్ భూమిని ఆక్రమించాలని ప్రత్నించారని, ట్రస్ట్ భూమి తమదే అంటూ కోర్టు నుండి స్టే తీసుకురావడం జరిగిందని తెలిపారు. విలువైన భూమిని స్వతం చేసుకోవాలని ప్రయత్నింస్తున్న కొందరు వ్యక్తులతో తనకు బెదిరింపులు వస్తున్నాయని అన్నారు. తనకు రక్షణ కల్పించాలని డిజిపికి ఆమె ఫిర్యాదు చేశారు.

హోంవర్కు పూర్తి చేయలేదని

## విద్యార్థుల చొక్కాలు విప్పించి దండించిన ఉపాధ్యాయులు

**పూడూర్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ఘటన**

**ఆగ్రహించిన విద్యార్థి సంఘాల నాయకులు**

**మేడ్చల్, అక్టోబర్ 18. ప్రభాతవార్త :** హోంవర్క్ పూర్తి చేయలేదనే నేపంతో విద్యార్థులను పాఠశాలలో చొక్కాలు విప్పించి మోకాళ్లపై నిల్ఫోబెట్టి హోంవర్కు రాయించిన ఘటన మేడ్చల్ మండలంలో చోటు చేసుకుంది. మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల దసరా పండుగ సెలవుల అనంతరం తెరుచుకున్న తర్వాత రోజున మానవీయ ఘటన చోటు చేసుకుంది. దసరా పండుగ సెలవుల్లో ఇచ్చిన హోంవర్కు పూర్తి చేయలేదని దండన (పనిష్మెంట్) రూపంలో పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థుల చొక్కాలు విప్పి తరగతి గదుల బయట మోకాళ్లపై నిల్ఫోబెట్టి మరీ హోంవర్కు చేయించారు. కాగా పాఠశాల ప్రిన్సిపల్ ఈ విదమైన శిక్ష విధించారని విద్యార్థులు పేర్కొనడం గమనార్హం. విద్యార్థుల పట్ల అవమానకరంగా ప్రవర్తించిన పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. విద్యార్థులను శిక్షించరాదని నిబంధనలు ఉన్నా పాఠశాలల అందుకు విరుద్దంగా విద్యార్థుల పట్ల దురుసుగా పవర్తించడం హేయమైన చర్య అని ఆరోపించారు. ఇది క్షమించరాని తప్పిదమని, ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.

### పది రూపాయల కాయిన్స్‌పై మేళా

**సిద్దిపేట అర్బన్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని మెదక్ రోడ్డులోగల రైతుబజారులో శుక్రవారం యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పది రూపాయల కాయిన్స్ మేళా నిర్వహించారు. పది రూపాయల కాయిన్స్ చెల్లుబాటులేదన్న అపోహలను ప్రజలు వదిలి లావాదేవీలు జరుపుకోవాలని నిర్వాహకులు సూచించారు. రూ.10 కాయిన్స్ సద్విని యోగం చేసుకోవాలన్నారు. అనంతరం రూ.10 కాయిన్స్ పంపిణీ చేశారు. అలాగే దుద్దెడ టోల్‌గేట్ వద్ద రూ.10 కాయిన్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు, యుబిఐ చీఫ్ మేనేజర్ సురేష్ పాల్గొన్నారు.

### అప్లికేషన్ వృద్దే లక్ష్యంగా చేసుకున్న లేహై యూనివర్శిటీ

యునైటెడ్ స్టేట్స్ పెన్సిల్వేనియాలోని బెత్లెహెమ్‌లోని ఒక ప్రైవేట్ రీసెర్చ్ యూనివర్శిటీ అయిన లెహై యూనివర్శిటీ మరియు ప్రపంచం లోనే మొట్టమొదటి ఎడ్‌ఫిన్‌టెక్ ఏఐ ఆధారిత ప్లాట్‌ఫారమ్ అయిన గ్రాడ్‌రైట్‌తో కలిసి కెక్స్ ఇన్‌టెక్ తొలి ఎడిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమం భారత దేశంలో సాంకేతిక రంగాన్ని తీర్చిదిద్దటంలో నేటి ఔత్సాహిక గ్రాడ్యుయేట్ విద్యార్థుల వినూత్న స్ఫూర్తి గురించి వేడుక చేసింది. దాదాపు 200 మందికిపైగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌నుంచి అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు అధికంగా పాల్గొన్నారు.

## జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంలో ముఖ్య పాత్ర

### ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి

**షాబాద్, అక్టోబరు 18, ప్రభాతవార్త :**

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం మాచన్‌పల్లి గ్రామంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పునరుద్దరించిన చెరువును తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీఎస్ఐఐసీ) వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని పునర్నిర్మించారు. సోలార్ స్ట్రీట్ లైట్ల ఏర్పాటు చేశారు. ఈసందర్బంగా డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.... కార్పోరేట్లు, పరిశ్రమల నాయకులు లోకల్ కమ్యూనిటీల్లో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఉద్యోగాల సృష్టి, ఆదాయం పెంచడం ద్వారా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం మాత్రమే కాకుండా సమాజ అభ్యున్నతిలో పాల్గొంటున్నారన్నారు. నిరంతరం కృషితో తెలంగాణలో జీవన ప్రమాణాలను మెరుగుపర్చడంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ఈకార్యక్రమాలు అన్ని వర్గాలకు లబ్దిచేకూరుతుందన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఆసియా పసిఫిక్, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా డేటా సెంటర్ ఆపరేషన్స్ డైరెక్టర్ సాజీ పీకే మాటాడుతూ.... మాచన్‌పల్లిలో ఉన్న 65ఎకరాల చెరువు కొన్నేళ్లుగా పాడుబడి ఉందన్నారు. దీంతో సామర్థ్యం తగ్గిందన్నారు. చెత్తా చెదారం, కలుపు మొక్కలతో నిండిపోయిందన్నారు. ఈ చెరువును పూర్తి సామర్థ్యానికి తీసుకురావడానికి నడుం కట్టామన్నారు. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి డీసిల్డింగ్(చెత్తను తొలగించడం) చేశామన్నారు. ఈ పనుల వల్ల నీటి మట్టం పెరగనుందన్నారు. ఎండాకాలంలో పశువులకు నీరు అందుబాటులో ఉంటుందన్నారు. చెరువు పరిసర ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్దామన్నారు. ఫెన్సింగ్ ఏర్పాటు చేశామన్నారు. కట్ట మైసమ్మ ఆలయ సమీపంలో సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. ప్రజలకు సురక్షితమైన, మెరుగైన ప్రదేశాన్ని అందించడమే కాకుండా ఈ ప్రాంత సాంస్కృతిక ప్రాముఖ్యతను కాపాడుతుందన్నారు. ప్రాథమిక పాఠశాల భవనాన్ని పునర్నిర్మించి కొత్త అంగన్‌వాడీ కేంద్రాన్ని ప్రారంభించామన్నారు. పిల్లల అభ్యాసాన్ని ప్రోత్సాహించేందుకు ఈ కేంద్రంలోని గోడలపై రంగురంగుల చిత్రాలు, కార్టూన్‌లు వేశామన్నారు. ఈ ప్రదేశం ఇప్పుడు చిన్నారులు చదువుకునేందుకు ఆకర్షణీయంగా, వినోదభరితంగా ఉంటుందన్నారు. గోడలపై నేల నుంచి రెండు అడుగుల ఎత్తు వరకు మార్కింగ్ పేయింట్ వేశామన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇప్పటికే జిల్లాలో అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వ్యవసాయ పల్లాలు, చెరువులు, ఆరోగ్య కేంద్రాలు, ఆసుపత్రుల పునరుద్దరణలో ఉన్నాయన్నారు. గతంలో షాబాద్, కందుకూరు మండలాలు సహా రంగారెడ్డి జిల్లాలోని పలు ప్రాంతాల్లో సైన్స్ టెక్నాలజీ, ఇంజనీరింగ్, గణిత(స్టెమ్) విద్యను ప్రోత్సహించేం దుకు థింక్ బిగ్ స్పేసెస్‌ను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఈకార్యక్ర మంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇండియా లీడ్=డేటా సెంటర్ ఆపరేషన్స్ ఆదిత్య చౌదరి తదితరులు ఉన్నారు.





## ప్రభుత్వం సిసిఐ కేంద్రాలు ప్రారంభించాలి

**కొమురవెల్లి, అక్టోబరు 18, ప్రభాతవార్త :** ప్రభుత్వం వెంటనే పత్తి కొనుగోలు జరిపేందుకు సీసీఐ కేంద్రాలను ప్రారంభించాలని సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. సీసీఐ కేంద్రాలను ప్రారంభించాలని కోరుతూ శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం వినతి పత్రం అందజేశారు. అనంతరం సత్తిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు ప్రైవేటు వ్యాపారులకు రూ. 5 వేలకే క్వింటాలు అమ్ముకుంటున్నా రన్నారు. కేంద్రం ఇచ్చే ఎంఎస్‌పి క్వింటాలు పత్తి ధర రూ.7300 ఉన్నా ఉపయోగం లేదన్నారు. వెంటనే ఉమ్మడి మండల కేంద్రం చేర్యాలప్రాంతంలో సీసీఐ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బద్దిపడగ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ తాడూరి రవీందర్, తేలు ఇస్తారి, బక్కెల్లి బాలకిషన్, తాడూరు భరత్‌కుమార్, నీల భిక్షపతి, సార్ల యాదయ్య, సున్నం యాదగిరి, కర్రోళ్ల ఎల్లయ్య, శ్రవణచారి, అరుట్ల రవీందర్, గుండుకాడి మల్లయ్య, చల్ల కొండల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గుడిలోని విగ్రహాలు చోరీ

**రాయపోల్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** పెద్దమ్మ దేవాలయంలోని గర్భగుడి తాళాలు పగలగొట్టి పెద్దమ్మ, పెద్దిరాజు రాతి విగ్రహాలతో పాటు యాంప్లిఫైర్‌ను దుండగులు చోరీ చేసిన సంఘటన రాయపోల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... రాయపోల్ మండలం పెద్ద ఆరెపల్లి కులస్థులు 4 సంవత్సరాల క్రితం ముంగిసిపల్లి రోడ్డు మార్గంలో పెద్దమ్మ దేవాలయాన్ని నిర్మించుకున్నారు. ఆ గుడికి సేవకురాలిగా అదే గ్రామానికి చెందిన కాశమైన యాదయ్య భార్య అండమ్మను నియమించారు. గురువారం సాయంత్రం గుడిపనులు ముగించుకొని తాళాలు వేసి ఇంటికి వచ్చారు. శుక్రవారం రోజు మాదిరిగానే ఉదయం 5 గంటల సమయంలో గుడిని శుభ్రం చేసేందుకు అండమ్మ వెళ్లింది. గుడిని శుభ్రం చేసిన అనంతరం మైక్ సెట్ పెడదామని లోపలికి వెళ్లి చూడగా గర్భగుడి తాళాలు పగలగొట్టి పెద్దమ్మ, పెద్దిరాజు రాతి విగ్రహాలతోపాటు, అమ్లిఫైర్‌ను దొంగలించారు. వాటి విలువ సుమారు రూ. 31 వేలు, ఈ విషయం ఫోన్ ద్వారా కులస్థులకు తెలపగా అందరూకలిసి గుడికి వెళ్లి చూశారు. గుళ్లో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు.

## నీట మునిగి వ్యక్తి మృతి

**నర్సాపూర్ రూరల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి రామచంద్రాపురం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికక ఎస్ఐ లింగం కథనం ప్రకారం రామచంద్రాపురం గ్రామానికి చెందిన గణేష్(45) బుధవారం భార్య నర్సమ్మకు కాలకృత్యాలకు వెళ్తానని చెప్పి వెళ్లాడు. రాత్రి అయినా ఇంటికి తిరిగి రాకపోవడంతో అతడి అచూకీ కోసం చుట్టుపక్కల, బంధువులు, స్నేహితుల ఇళ్లవద్ద వెతికినా దొరకలేదు. గురువారం సాయంత్రం రామచంద్రాపురం గ్రామ శివారులో ఉన్న పెద్దచెరువులో కాలకృత్యాలకు వెళ్లిన గణేష్ ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయాడు. భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం తాగి వాహనాలు నడిపిన

## 31 మందికి జరిమానా

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 18 (ప్రభాతవార్త):** మద్యం తాగి వాహనాలు నడిపిన 31 మందికి రూ.24,500 జరిమానా విధించినట్లు గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు. కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలోని పిడిచెడ్ రోడ్డు, క్యాసారం ఎక్స్ రోడ్డు, తూప్రాన్ రోడ్డు, ముట్రాజ్‌పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్డు, ఔటర్ రింగ్‌రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా 31 మందిని పట్టుకొని బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేయగా మద్యం తాగి ఉన్నారని రిపోర్టు రావడంతో వారిని గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ఎదుట హాజరుపరచగా విచారణ చేసి 31 మందికి రూ.24,500 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు.

## చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

**జగదేవ్‌పూర్, అక్టోబరు 18 (ప్రభాతవార్త):** జగదేవ్‌పూర్ మండలం మునిగడప గ్రామానికి చెందిన తలారి సురేష్ రెండు వారాల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి బంధువు అంత్యక్రియలకు వెళ్లగా తుమ్మ నవీన్ వారి ఇంట్లోకి ప్రవేశించి రూ.25వేల నగదు, అరతులం బంగారు ఉంగరం దొంగిలించినట్లు గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. సురేష్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి దొంగతనానికి పాల్పడిన తుమ్మ నవీన్‌ను శుక్రవారం ఎస్ఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో అరెస్ట్ చేసినట్లు తెలిపారు. నేరస్తుడిపి పట్టుకున్న సిబ్బందిని సిఐ మహేందర్‌రెడ్డి అభినందించారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**గజ్వేల్ టౌన్, అక్టోబరు 18 (ప్రభాతవార్త):** విద్యార్థులు తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తించి ఉన్నతంగా చదువుకోవాలని, పిల్లలు బాగు పడితేనే తల్లిదండ్రులు సంతోషిస్తారని గజ్వేల్ సిఐ సైదా అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని నాగార్జున ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, ఈవిటీజింగ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ సైదా మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దని సూచించారు. గ్రామాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని, మైనర్లు డ్రైవింగ్ చేయడం ప్రమాదకరమని, చట్టప్రకారం నేరమని అన్నారు. అలాగే షీటీమ్ ప్రాముఖ్యత, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలు, డయల్ 100, మహిళా రక్షణ చట్టాలు తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మురళి, కళాశాల ప్రిన్సిపాల్ భీమ్ రావు, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్‌సిబ్బంది శ్రీరాములు, మహిళా కానిస్టేబుళ్ల శ్యామల, లావణ్య, కానిస్టే బుళ్లు మహేష్ పాల్గొన్నారు.

## జామా మసీదులో జెండా పండగ

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 18, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని జామామసీద్‌లో శుక్రవారం మహ్మద్ ప్రవక్త అయిన గౌసేపాక్ జన్మదినాన్ని పురస్కరించుకుని జెండా పండగ కార్యక్రమాన్ని మసీద్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహ్మద్ ప్రవక్తకు మసీద్ కమిటీ అధ్యక్షులు బాషుమియా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌసేపాక్ ప్రవక్త తల్లి గర్భంలో ఉండగానే ముస్లింలకు పవిత్ర గ్రంథమైన ఖురాన్‌ను కంఠస్థం చేసారని గుర్తు చేశారు. ఆయనకాలంలోనే పేదలు, వింతంతులు, మహిళలతో ప్రేమతో ఉండాలని, ఆడపిల్లలకు మంచి విద్యను నేర్పించి అల్లా చూపిన మార్గంలో నడవాలని బోదించినట్లు వివరించారు. మసీద్‌కు వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం గౌసేపాక్ జెండాను జామా మసీదు నుండి అలంగీర్ మసీదు వద్ద గల గౌసేపాక్ గద్దె వరకు ర్యాలీగా తీసుకెళ్లి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ కార్యదర్శి ఎండి హసన్, ఎండి అయూబ్, ఎండి దస్తగిరి, అఫ్జల్, షబ్బీర్, అక్బర్, కమల్‌సాబ్, అఫ్సర్, ఫసిరుద్దిన్, పాషా, సర్దార్, ఎండి సాజిద్, అజీర్, ఫయాజ్, సయ్యద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

**చిన్నశంకరంపేట, అక్టోబరు 18, ప్రభాతవార్త:**

కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందని మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. శుక్రవారం నాడు చిన్నశంకరంపేట సహకార సంఘం, సూరారంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నిబంధనల ప్రకారం ధాన్యం తినుకొచ్చి ప్రతి రైతు మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా 473 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు, సన్న వడ్లకు క్వింటాల్కు 500 రుపాయల చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ సురేష్‌రెడ్డి, డిఆర్‌డిఏ అడిషనల్ పిడి సరస్వతి, డిపిఎం మోహన్, తహసీల్దార్ మన్నన్, ఏవో లక్ష్మీ ప్రవీణ్, ఏపిఎం లక్ష్మీ నారాయణ, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గంగా నరేందర్, మాజీ ఎంపీపీ అరుణ, పీఏసీఎస్ చైర్మన్లు అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ చైర్మన్ గోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచులు రాజిరెడ్డి, నిరజ, నాగరాజు, సుధాకర్, దయానంద్ యాదవ్, కిష్టయ్య, వైస్ చైర్మన్ నగేష్, మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### రుణమాఫీ కాలేదు.. ఆదుకోండి...

మండల పరిధి సూరారం గ్రామానికి చెందిన మహిళా రైతు పద్మ 2019లో చిన్నశంకరంపేటలోని డీసీసీబి బ్యాంకు ద్వారా రూ.10వేల రుపాయల పంట రుణాన్ని తిసుకుంది. ప్రభుత్వం మూడు విడుతల్లో రుణమాఫీ విడుదల చేసిన జాబితాలో తన పేరు లేదని ఎమ్మెల్యే రోహిత్‌రావుకు తెలుపగా వెంటనే ఆమె సమస్యను పరిష్కరించాలని వ్యవసాయాధికారులను ఆదేశించారు.

## అల్లాదుర్గంలో నేషనల్ హైవే ఫెన్సింగ్ కూల్చివేత

**అల్లాదుర్గం, అక్టోబరు 18, ప్రభాతవార్త:** మండల ప్రజలు మూకుమ్మడిగా నేషనల్ హైవేపై ఉన్న ఫెన్సింగ్‌ను కూల్చివేశారు. ఫెన్సింగ్‌కు కూల్చివేసి ఎగ్జిట్ సౌకర్యం కల్పించుకున్నారు. మూడు నాలుగు సంవత్సరాలుగా అల్లా దుర్గం హైవే రోడ్డుపై నుంచి ఎగ్జిట్ సౌకర్యం కల్పించాలని అల్లాదుర్గం గ్రామస్థులతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు వినతి చేస్తూ వచ్చినా ప్రయోజనం లేకపోవడంతో ఆగ్రహించిన మండల ప్రజలు ఫెన్సిం గ్‌ను ధ్వంసం చేసి తమకు తాము సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అప్పాజిపల్లి రోడ్డు పక్కన కూడ ఎగ్జిట్‌ను ఏర్పాటు చేసుకునేందుకు ఫెన్సింగ్ తొలగించారు. అల్లాదుర్గం మండల కేంద్రానికి చేరుకునేందుకు ఎగ్జిట్ సౌకర్యం లేక 6 కిలో మీటర్ల దూరంలో ఉన్న చిల్వెర్ సర్వీస్ రోడ్డు వద్దకు చేరుకుని సర్వీస్ రోడ్డు ద్వారా వాహనాలు రాకపోకలు సాగించాల్సి వస్తోంది. చిల్వెర వద్ద దారి తప్పితే 8కిలో మీటర్ల దూరంలోని రాంపూర్ వరకు వెళ్లాల్సిన దయనీయ దుస్థితి దాపురించిందని ప్రజలు మండిపడుతున్నారు. ఎగ్జిట్ సౌకర్యం కల్పించాలని ఎంపి సహకారంతో దేశ ప్రధాన మంత్రికి వినతి ప్రతం అందచేసినా ప్రయోజనం లేకపోవడంతో తమకు తామే ఎగ్జిట్ సౌకర్యం కల్పించుకున్నామని మండల ప్రజలు అంటున్నారు.

ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని

## యువకుడి ఇల్లు ధ్వంసం

**రాయపోల్ అక్టోబరు 18 ప్రభాతవార్త :** ప్రేమించి పెళ్లి చేసుకున్నాడని యువకుడి ఇల్లు ధ్వంసం చేసిన సంఘటన రాయపోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాయపోల్ మండలం టెంకంపేట గ్రామానికి చెందిన కోరే నవీన్ అదే గ్రామానికి చెందిన నీల మాధురిలు ప్రేమించుకున్నారు. ఇద్దరు కలిసి గురువారం యాదగిరిగుట్టలో వివాహం చేసుకున్నారు. ఈ విషయం నీల మాధురి ఇంట్లో తెలవడంతో శుక్రవారం సాయంత్రం నీల మాధురి బంధువులు, కుటుంబ సభ్యులు అందరూ కలిసి కోరే నవీన్ ఇంటిపై దాడి చేసి ఇంటిని కూల్చివేశారు. నవీన్ తండ్రి మల్లేశంను నీ కొడుకును ఎక్కడికి పంపించావు అంటూ అందరూ కొట్టడంతో మల్లేశం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని తొగుట సీఐ లతీఫ్ పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు.

## పార్టీలో కష్టపడినవారికే నామినేటేడ్ పదవులు ఇవ్వాలి

**సిద్దిపేట రూరల్, అక్టోబరు 18, ప్రభాతవార్త :**

పార్టీలో కష్టపడినవారికే నామినేటేడ్ పదవులు ఇవ్వాలని లేదంటే చూస్తూ ఊరుకోమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ కో-కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ కోసం పని చేయకుండా కొత్తగా వచ్చి పార్టీలో చేరిన వారికి పదవులు ఇస్తే సహించేదిలేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 10 నెలలు గడిచిపోతున్న నేటికి సిద్దిపేట నియోజకవర్గంలో నామినేటేడ్ పోస్టులు భర్తీ చేయకపోవడానికి కారణ ఐక్యత లేకపోవడమేనని తెలిపారు. యేండ్ల తరబడి పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పార్టీ కోసం పని చేసిన సీనియర్లకు నామినేటేడ్ పోస్టులో ప్రాధాన్యతనిస్తున్నారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా పార్టీలో చేరిన వారు నామినేటేట్ పోస్టులు అడగడం సరికాదన్నారు. సీనియర్ నాయకులతో చర్చించిన తర్వాతనే నామినేటేడ్ పోస్టులు కేటాయించాలన్నారు. హైడ్రా విషయంలో బిఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని మండిపడ్డారు. హైడ్రా హైదారాబాద్‌తో పాటు గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లలో అమలు చేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధియే ధ్యేయంగా ముందుకు సాగుతుంటే బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. బడుగు, బలహీర వర్గాల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధియే ప్రభుత్వ ధ్యేయమన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు వట్టిపల్లి రాజిరెడ్డి, ఎద్దురాజ్ యాదవ్, కోటగిరి ఎల్లవ్వ, తొండేగల రజనీ, సన, మార్క చంద్రశేఖర్, నాయిని నరేందర్, ఉప్పెన రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**హుస్నాబాద్ రూరల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ రాజయ్య తండ్రి హన్మయ్యతో పాటు చెప్యాల భారతి, సొల్లు అనంతలక్ష్మీ, మైదంశెట్టి వీరన్న మనవరాలు, మిలుకూరి మల్లయ్య, మండలంలోని మహ్మదాపూర్ గ్రామానికి చెందిన పిట్టలు రాములు, అక్కన్నపేట మండలంలోని పోతారం(జే)లో శిక మౌనికతిరుపతిల కూతురు కీర్తన్య, నందారం గ్రామంలో కొట్టె సుధాకర్‌లు ఇటీవల మృతి చెందారనే విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ శుక్రవారం వారి ఇళ్లకు వెళ్లి పరామర్శించారు. ఈసందర్బంగా వారి మృతికి కారణం అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. వారి ఆత్మలకు శాంతిచేకూరాలని కోరుకుంటూ మృతుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. పరామర్శ లలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## లక్ష్మాపూర్-కొట్యాల గ్రామాల మధ్య బిటి రోడ్డు పూర్తి చేయాలి

**శామీర్‌పేట, అక్టోబరు 18, ప్రభాతవార్త**



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కోరిన లక్ష్మాపూర్ గ్రామ నాయకులు క్యాతం మధుకృష్ణ

లక్ష్మాపూర్-కొట్యాల గ్రామాల మధ్య బిటి రోడ్డు నిర్మాణ పనులు అర్ధాంతరంగ నిలిచిపోయినట్లు, పూర్తి చేయటానికి తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని లక్ష్మాపూర్ గ్రామ నాయకులు క్యాతం మధుకృష్ణ కలిసి వినతిపత్రం అందజేసి కోరారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామ నాయకులు క్యాతం మధుకృష్ణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిసి లక్ష్మాపూర్-కొట్యాల గ్రామాల మధ్య బిటి రోడ్డు పనులు చేపట్టి అర్ధాంతరంగ వదిలివేశారని ఈ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే విధంగ తగు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరటం జరిగిందని నాయకులు క్యాతం మధుకృష్ణ పేర్కొన్నారు.

## ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలి

### సిపి అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

ప్రజలతో మమేకమై విధులు నిర్వహించాలని.. ప్రజల రక్షణకు ఎల్ల వేళాల అందుబాటులో ఉండాలని సీపీ డాక్టర్ అనురాధ పోలీసు అధి కారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం సిద్దిపేట రూరల్ పోలీసు సర్కిల్ కార్యాలయంతోపాటు రూరల్ పోలీసుస్టేషన్ సందర్శించారు. ఈ సందర్బంగా రికార్డులను పరిశీలించి పోలీసుస్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మాట్లాడారు. స్టేషన్ పరిసర ప్రాంతాలను పరి శీలించి మొక్కలను నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ డయల్ 100 కాల్‌కు వెంటనే స్పందించాలన్నారు. విపిఓ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలపై నిఘా పటిష్టంచేసి సమూలంగా నిర్మూలించాల న్నారు. సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు సిబ్బంది నిజాయితీగా విధులు నిర్వహించాలని విధి నిర్వ హణలో ఎలాంటి అలసత్వం వహించొద్దన్నారు. ఇసుక, జూదం, పిడిఎస్ రైస్ అక్రమ రవాణన అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ఏసీపీ మధు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను, మహిళా పోలీసు స్టేషన్ సిఐ దుర్గ, ఎస్ఐలు అపూర్వరెడ్డి, బాలకృష్ణ, కృష్ణారెడ్డి, అసీఫ్ ఉన్నారు.

## సెంట్రల్ టెలికాం బోర్డ్ మెంబర్‌గా బైండ్ల కుమార్

**పటాన్‌చెరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:** బిజెపి సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బైండ్ల కుమార్ కేంద్ర ప్రభుత్వం టెలికం బోర్డు మెంబర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్‌రావు తెలిపారు. నియామక పత్రాన్ని మెదక్ పార్లమెంట్ సభ్యుడు, బిజెపి పార్లమెంటరీ బోర్డు కమిటీ మెంబర రఘునందన్‌రావు అందించారు. ఈ సందర్బంగా ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ పార్టీ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నమ్మిన సిద్దాంతం కోసం, పార్టీ గెలుపు కోసం నిరంతరం పనిచేస్తున్న కార్యకర్తలను పార్టీ గుర్తించి బైండ్ల కుమార్‌ను టెలికం బోర్డు మెంబర్‌గా నియమించడం సంతోషంగా ఉందన్నారు.

## వ్యర్థాల నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు

**పటాన్‌చెరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:** వ్యర్థాల నిర్వహణ, వృత్తా కార ఆర్థిక వ్యవస్థ ఐపీఎల్ఏ అంతర్జాతీయ ఫోరం 2024పై 14వ అంతర్జాతీయ సదస్సును గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ నిర్వహించ నుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులతో చర్చలు, విజ్ఞాన భాగ స్వామ్యాన్ని సులభతరం చేయడానికి ఈ ఏడాది నవంబర్ 28 నుండి డిసెంబర్ 1వ తేది వరకు ఈ సదస్సును హైబ్రిడ్ విధానంలో నిర్వ హించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో వ్యర్థాల నిర్వహణ, వృత్తాకార ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన అనేక ఇతి వృత్తాలు, వ్యర్థాలు, విధానాలు, నిబంధనలు, ఇంజనీరింగ్, సాంకేతికత, సామా జిక, వ్యాపారం, పరిశ్రమలు, వ్యవస్థాపకత వంటివి ఉంటాయని తెలిపారు. సదస్సులో భాగంగా కీలకోపన్యాసాలు, ప్లీనరి చర్చలు, ప్రత్యేక సాంకేతికత కార్యక్రమాలు, ప్యానేల్ చర్చలు వంటి ఎన్నో ఉంటాయని వారు తెలిపారు. ఈ సదస్సుతో పాటు స్కూల్ కాంగ్రెస్, హ్యాకథాన్, ఇండస్ట్రి, ఎక్స్-పొ, ప్రి- కాన్ఫరెన్స్ డాక్టోరల్ వర్క్-షాపులను నవం బర్ 27న నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని వివరాల కోసం సదస్సు చైర్మన్ ప్రొఫెసర్ సాధన్ కె.ఘోష్ 9830044464, నిర్వాహకుడు డాక్టర్ వై ఎల్ పీ థోర్లన్ 8886785076లను సంప్రదిచాలని వారు కోరారు.

## చేర్యాల రెవెన్యూ డివిజన్ కోసం ఐక్య పోరాటం

### జెఎసి చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్

**చేర్యాల, అక్టోబరు 18, ప్రభాతవార్త :** చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధన కోసం ఐక్యంగా పోరాడుతామని జేఏసి చైర్మన్ డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ అన్నారు. శుక్రవారం మండల పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జేఏసి వైస్ చైర్మన్ పూర్మ ఆగంరెడ్డి అధ్యక్షతన జరిగిన సందర్భంగా జేఏసి రామగళ్ళ పరమేశ్వర్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంత అస్తిత్వం కోసం గత ఎనిమిది సంవ త్సరాలుగా అనేక ధర్నాలు, ఆందోళన కార్యక్రమాలు చేసినప్పటికి పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని కుక్కలు చింపిన విస్తరాకులా విడదీసి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. గత ప్రభుత్వం వల్లే మోసం, ఎంతో నష్టం జరిగిందని అన్నారు. ప్రాంత అస్తిత్వం, ఆత్మగౌరవం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్దమన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీ జనగామ జిల్లా డిసిసి అధ్యక్షుడు కొమ్మూరితో మంత్రుల, ముఖ్యమంత్రిని కలిసి మెమోరాండం అందిస్తామన్నారు. సమావేశంలో జేఏసి నాయకులు కామిడి జీవన్‌రెడ్డి, అందె అశోక్, ఉడుముల భాస్కర్‌రెడ్డి, అందె బీరయ్య, మల్లిగారి యాదగిరి, ఒగ్గు రాజు, ఆవుశర్ల యాదయ్య, బస్వగళ్ళ సిద్దయ్య, గద్దల మహేందర్, గూడ రాజిరెడ్డి, ఆడెపు నరేందర్, ఒరుగంటి శంకర్, అందె నానిబాబు, ఈరి భూమయ్య, పందిళ్ళ నరసయ్య, మ్యాక మల్లేశం పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**పటాన్‌చెరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:** జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్‌కు చెందిన అనిల్(30) అనారోగ్యంతో మృతి చెందగా, అతడు పేదకావడంతో పాటు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. బొల్లారం బిజెపి అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆయన అంత్య క్రియలకు పదివేల రుపాయలు ఆర్థిక సహాయం అందించారు.

### ఫెస్టివ్ గిఫ్టింగ్ స్టోర్‌తో భాగస్వామ్యం చేయండి

పండగల సమయంలో బహుమతులు సంప్రదాయం కంటే ఎక్కువ ప్రా ధాన్యతను కలిగి ఉంటాయి. మీకు అత్యంత ముఖ్యమైన వారితో ఆనందం ప్రేమ మరియు స్నేహాలను భాగస్వామ్యం చేసుకునే విధానం ఉంది. సరైన బహుమతి శాశ్వతమైన జ్ఞాపకాలను కలిగిస్తుంది. మరియు ఏదైనా వేడుకకు అదనపు మెరుపును తెస్తుంది. కాబట్టి మీ యొక్క భోజనప్రియు లైన స్నేహితుల కోసం మీరు రుచికరమైన మితాయి కోసం మరియు కార పు ట్రీట్స్ కోసం లేదా మీరు అభిమానించే వారికి ప్రత్యేమైన రోజును కల గచేయడానికి సంపూర్ణమైన గిఫ్టింగ్ హ్యాంపర్లను అన్వే షిస్తున్నప్పుడు అమే జాన్.ఇన్‌లో మీకు కావలసిన అన్నీ లభిస్తాయి.

